# 5

# యేసు రాక

క్రీస్తు ప్రభువు తండ్రియొద్దకు ఆరోహణమైనది మొదలు, ఆయన రాకకొరకు క్రైస్తవులు వేచియున్నారు. ఈ సంభవము యొక్క పరిమాణాన్ని, దానికి సంబంధించిన తక్కువ సమచారాన్ని గూర్చి యోచించడంలో, ఆయన రెండవ రాకడను గూర్చి అనేక ఆలోచనలు వచ్చాయంటే ఆశ్చర్యపడనవసరం లేదు. ఇందులోను తరువాత పాఠంలోను, ఆయన ప్రత్యక్షతను గూర్చి బైబిలు ఏమి చెప్పుతుందో, యిందును గూర్చి యితర అభిప్రాయాలు ఏమి బోధిస్తున్నాయో పరిశీలించుదాం.

## ఆయన ప్రత్యక్షత యొక్క వాస్తవం

"రెండవ రాకడ" అనే ప్రయోగం లేఖనాల్లో కన్పించకపోయినా, "మరల వచ్చి" అనే ప్రభువు మాటల్లో ఈ సందేశం కన్పిస్తుంది (యోహాను 14:3). "రెండవసారి ప్రత్యక్షమగును" అనే ప్రయోగం కూడ దీనికి సంబంధించినదే (హెబ్రీ. 9:28). క్రీస్తువారి "రెండవ" రాకడకు పలు రకాలైన గ్రీకు పదాలు ప్రయోగింపబడ్డాయి.

*Apokalupsis*, కొన్నిసార్లు క్రీస్తు రాకను సూచించడానికి వినియోగించ బడింది, ఈ పదం "ప్రత్యక్షత" కొరకు అని తర్జుమా చేయబడింది (1 కొరింథీ. 1:7; KJV, "బయలు పరచబడెను" మరియు "ప్రకటన" (2 థెస్స. 1:7; 1 పేతురు 1:13; 4:13) అని కూడ భాష మార్చిడి చేయబడింది. క్రీస్తు భూలోకమందున్నప్పుడు, భూసంబంధమైన శరీరంలో నివసించారు, కాని తన సొంతదైన దైవ స్వభావాన్ని సంపూర్ణంగా బయలు పరచలేదు. అయితే, ఆయన మరల ప్రత్యక్షమైనప్పుడు, ఆయన మహిమతో కూడిన దైవత్వం ప్రత్యక్షమవుతుంది. (Gk.: *phaneroo* అంటే "తెలియబడుతుంది"; కొలస్సీ. 3:4).

*Epiphania* "వచ్చుట" లేక "ప్రత్యక్షమగుట" అని తర్జుమా చేయబడింది కేవలం ఆయన రెండవ రాకడను సూచించడానికే (2 థెస్స. 2:8బి; 1 తిమోతి 6:14; 2 తిమోతి 1:10; 4:1, 8; తీతు 2:13).

*Parousia* అనే పదం క్రీస్తు తిరిగివచ్చుటకు తరచుగా ఉపయోగించబడింది (1 కొరింథీ. 15:23; 1 థెస్స. 2:19; 3:13; 4:15; 5:23; 2 థెస్స. 2:1, 8ఎ; యాకోబు 5:7, 8; 2 పేతురు 1:16; 3:4, 12; 1 యోహాను 2:28).

ఈలాటి మాటలు లేఖనాల్లో అనేక పర్యాయాలు తటస్థించడం క్రీస్తు తిరిగి వస్తారనే దానికి చాలినంత అభయాన్ని యిస్తుంది. వీటితోపాటు, "ఆ దినము," "ప్రభువు దినము," "క్రీస్తు దినము" అనేవి దీనికి సంబంధించినవే – ఆయన ఎప్పుడు వస్తాడనే విషయాన్ని సూచిస్తాయి.[1] ఈ ప్రయోగాల సందర్భాలు ఆయన రెండవ రాకడ ఎన్నడో సూచిస్తాయి.

# ఆయన తిరిగి వచ్చే సమయం

అసత్య ప్రవక్తలు ప్రభువు యొక్క రాకడను గూర్చిన తేదీలు దాదాపు ఆయన వెళ్లిన సమయంనుండి సూచిస్తూనే ఉన్నారు (ద్వితీయో. 18:20-22). మనకు ఎరుకలో ఉన్న తేదీలు ఈ క్రింద సూచింపబడ్డాయి:

| | |
|---|---|
| విలియం మిల్లర్ | అక్టోబరు 22, 1843 |
| చార్లెస్ టాజ్ రస్సల్ | అక్టోబరు 1914 |
| జడ్జి జె. ఎఫ్ రుథర్ ఫోర్డ్ | 1928 |
| హెర్బెర్ట్ డబల్యూ. ఆమ్‌స్ట్రాంగ్ | 1972 |
| యెహోవా సాక్షులు | వసంత కాలం 1975 |
| హాల్ లిండ్‌స్[2] | 1995 |

"అయితే ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి మాత్రమే (యెరుగును) గాని, యే మనుష్యుడైనను పరలోకమందలి దూతలైనను కుమారుడైనను ఎరుగరు" (మత్తయి 24:36) అన్న క్రీస్తు ప్రభువు యొక్క ప్రతిపాదన ఉండినా, పై చూపించబడిన తేదీలను మనుష్యులు ప్రవచించియే ఉన్నారు. ఆయన రాక దొంగవచ్చినట్లు ఉంటుంది (మత్తయి 24:42-44; 1 థెస్స. 5:2; 2 పేతురు 3:10), అంటే ఎదురు చూడబడని, హెచ్చరికలు లేని విధంగా ఉంటుందని, "కాలము సమయములను తండ్రి తన స్వాధీన మందుంచుకొని యున్నాడు వాటిని తెలిసికొనుట మీ పని కాదు" అని ప్రభువు తన అపొస్తులులకు తెలియజేశారు (అపొ. 1:7).

క్రొత్తనిబంధనలో ఏ తేదీ యివ్వక పోయినప్పటికి, ప్రభువు తిరిగి రాకముందు కొన్ని సంగతులు జరుగుతాయన్నట్టు క్రొత్తనిబంధన జోష్యం చెప్పింది:

(1) ఆయన వెళ్లిన దానికిని తిరిగి వచ్చేదానికి మధ్య కాలం గడిచిపోతుందని (మత్తయి 25:19; అపొ. 3:20, 21).

(2) యూదులు అన్యజనులు ఒక మంద్దైయుంటారు (యోహాను 10:16).

(3) యెరూషలేం కూలిపోవలసి యుంటుంది (మత్తయి 24:1, 2; మార్కు 13:1, 2; లూకా 21:20-24).

(4) భ్రష్టత్వం సంభవిస్తుంది, "నాశన పాత్రుడగు పాప పురుషుడు" బయలుపడాలి (2 థెస్స. 2:1-3).

(5) కడవరిదినములలో జనులు విశ్వాసంనుండి "తొలిగిపోతారు" దుష్టత్వం వారియందు అధికమగును (1 తిమోతి 4:1, 2; 2 తిమోతి 3:1-5).

(6) జనులు ఆయన రాకడను ప్రశ్నించేలా కాలం మించిపోతుంది (2 పేతురు 3:3-9).

(7) ప్రకటనలో వర్ణించబడిన సంఘటనలు ఆయన వచ్చే ముందే పరిపూర్ణం కావాలి.

మనం ఎరిగినంత మట్టుకు, ప్రభువు రాక ముందు జరుగవలసినవన్నీ సంభవించాయి.

## ఆయన రాక యొక్క తీరు

ప్రభువు ప్రత్యక్ష్యం కాబోయే విధానాన్ని గూర్చి క్రొత్త నిబంధన కొన్ని వివరాలను యిచ్చింది. ఆయన వచ్చేవరకు బ్రతికియుంటే, ...

**మనమాయనను చూస్తాం!** (1 థెస్స. 4:16; ప్రకటన 1:7).

**ఆయన పరిశుద్ధ దూతలను చూస్తాం!** (మార్కు 8:38).

**ప్రధానదూత శబ్దమును దేవుని బూరను మనం వింటాం!** (యోహాను 5:28; 1 కొరింథీ. 15:52; 1 థెస్స. 4:16).

**తన ప్రభావమును కనుపరచు దూతలతో అగ్ని జ్వాలలో,[3] మేఘములమీద ఆయన దిగివచ్చుట చూస్తాం** (ప్రకటన 1:7; 2 థెస్స. 1:7; లూకా 21:27).

ఆయన తన పరిశుద్ధ పరివారముతో వచ్చునని ఉంది (యూదా 14). *hagios* అనే గ్రీకు పదం "పరిశుద్ధులు" అని తర్జుమా చేయబడింది. "యేసు తన పరిశుద్ధ పరివారంతో వస్తాడా?" అనేది ప్రశ్నకాదు – ఆయన వస్తాడు గనుక: "పరిశుద్ధ" అనేది తన పరిశుద్ధ జనులకు సంబంధించినదా లేక పరిశుద్ధ దూతలకు సంబంధించినదా? ఆయన రాకడయందు వచ్చేవారిని గూర్చి వర్ణించిన ప్రతిసారి, వారు "దూతలు" అని పిలువబడ్డారు (మత్తయి 13:39–49; 16:27) లేదా తన "ప్రభావమును కనుపరచు దూతలు" అని (2 థెస్స. 1:7) లేదా "పరిశుద్ధ దూతలు" (మార్కు 8:38) అని చెప్పబడింది. ఆయనతో కూడ వచ్చే పరిశుద్ధ పరివారము దూతలైయుండాలి కాని మృతులైన నీతిమంతులు కారు. వీరు ఆయనతో కూడ రారు. ఆయన తిరిగి వచ్చినప్పుడు ఆయనతో కూడ కలిసికొనుటకు వారు లేపబడతారు.

## ఆయన రాకడ యొక్క సంభవాలు

ప్రభువు తిరిగి వచ్చునప్పుడు, సంభవాలు ఒకదానివెంట ఒకటి త్వరితంగా జరుగుతాయి. లేఖనాల్లో ఈ క్రింది సంగతులు సూచించబడ్డాయి: భూమిమీద దుష్టత్వము, అవిశ్వాస్యతను ఆయన కనుగొంటారు (లూకా 17:26–30; 18:8). మృతులైన వారందరు ఆయన స్వరము విని మేల్కొందురు (యోహాను 5:28, 29; 1 థెస్స. 4:16). కడపటి శత్రువైన మరణానికి అది అంతమౌతుంది (1 కొరింథీ. 15:26, 55; ప్రకటన 20:14). బ్రతికియున్నవారందరు ఒక నిమిషములో, కనురెప్పపాటున మార్పునొందుతారు (1 కొరింథీ. 15:51). సజీవులును పునరుత్థానమైనవారును ఆకాశమండలములో కలిసికుంటారు (1 థెస్స. 4:17). ఆకాశమును భూమియు గతించిపోతాయి (2 పేతురు 3:10–12; మత్తయి 24:35; ప్రకటన 20:11). అపవాది క్రియలు అంతమౌతాయి, వాని వేదన ఆరంభమౌతుంది (మత్తయి 25:41; ప్రకటన 20:10). ప్రభువు తన మహిమగల సింహాసనము మీద ఆశీనులైయుంటారు, తీర్పుపొందడానికి అందరు ఆయన ఎదుట ప్రత్యక్షమౌతారు (మత్తయి 25:31, 32; యోహాను 5:22; 2 కొరింథీ. 5:10; 2 తిమోతి 4:1; ప్రకటన 20:11). ప్రస్తుతమందున్న క్రమం అంతమౌతుంది, సమస్తమును పునరుద్ధరించబడుతుంది (1 కొరింథీ. 15:24; అపొ. 3:21; ఎఫెసీ. 1:10). తీర్పు పొందెను (ప్రకటన 20:11–15), "రక్షణ

దినము గతించిపోతుంది" (2 కొరింథీ. 6:1, 2). సమస్తమైన ఆధిపత్యమును, అధికారమును బలమును కొట్టివేసి క్రీస్తు ప్రభువు తండ్రియైన దేవునికి రాజ్యం అప్పగిస్తారు (1 కొరింథీ. 15:24).

ప్రస్తుత కాలమందు, ప్రభువైన యేసు పరలోకమందును భూమిమీదను ఏలికయై యున్నారు (మత్తయి 28:18; 1 కొరింథీ. 15:27). ఆయన ప్రత్యక్షమైనప్పుడు సమస్తమునకు ఆయన ఏక చక్రాధిపత్యం అంతమౌతుంది, సృష్టికి ముందున్నట్టే, ఆయనయు ఆయన తండ్రియు కలిసి ఏలుతూ ఉంటారు (యోహాను 17:5; 1 కొరింథీ, 15:28).

ఆయన రాకడతో చుట్టుకొనియున్న ఈ గొప్ప సంభవాలన్నిటికి మనం సిద్ధపడవలసి యుంటుంది. మనకొరకు స్థలము సిద్ధపరచవెళ్లుతున్నట్టు ఆయన చేసిన వాగ్దానం ఎంత నిశ్చయమైయుందో, ఆయన తిరిగి వస్తానన్న వాగ్దానం కూడ సత్యమౌతుంది (యోహాను 14:3). ఆయన రాకడకొరకు మనం ఎదురుచూస్తూ ఉండాలి (2 పేతురు 3:12); దానికొరకు అపేక్ష కలిగియుండాలి (1 కొరింథీ. 1:7; 1 థెస్స. 1:10; యాకోబు 5:7), అది సంభవించేవరకు ఓపికతో కనిపెట్టాలి (మత్తయి 25:1–13), దానికై సిద్ధ పడడానికి ఏమి చేయాలో దాన్ని చేయాలి (మత్తయి 24:44). ఆయన ప్రత్యక్షమైనప్పుడు (1 పేతురు 4:13), దానికొరకు అపేక్షించేవారు ఆనందిస్తారు (2 తిమోతి 4:8), అయితే ఆయనకు లోబడనొల్లనివారు భయముతో కూడినవారై ఏడ్చెదరు (హెబ్రీ. 10:31; ప్రకటన 1:7).

## ముగింపు

మానవ చరిత్రలో క్రీస్తు రెండవ రాకడ శిఖరాగ్రపు సంఘటనయైయుంటుంది. క్రీస్తు ప్రభువు రాకడ సమయము దాని స్వభావాన్ని అనేకులు అపార్థం చేసికొన్నందున, ఆ మహాదినమును గూర్చియు, దానికొరకు సిద్ధపడే విధానాన్ని గూర్చియు యితరులకు ఉపదేశింప మనం సిద్ధపడుదుము గాక, అన్నిటికంటె ముఖ్యంగా, ఆయన రాకడ కొరకు మనం సిద్ధపడాలి. మనం సిద్ధంగా ఉంటే, అందుకై పడే ప్రతి ప్రయాసయు ప్రయోజన కరమై యుంటుంది. మనం సిద్ధపడకుంటే, భూమిమీద ఏ సాధనయైనా, విజయమైనా, అనుభవించే ఏ గౌరవమైనా మహా గొప్ప పతనమే అయ్యుంటుంది.

---

సూచనలు

[1]మత్తయి 7:22; 1 కొరింథీ. 1:8; 5:5; 2 కొరింథీ. 1:14; ఫిలిప్పీ. 1:6, 10; 2:16; 1 థెస్స. 5:2; 2 థెస్స. 2:2; 2 తిమోతి 1:18; 4:8; 2 పేతురు 3:10 చూడు. [2]మిల్లర్ తొలుత బాప్తిస్టు ప్రసంగీకుడు మరియు క్రీస్తు 1844లో వస్తారని నమ్మిన గుంపుకు మతనాయకుడు. ఈ గుంపులోనుండి చీలిపోయిన కొందరు నేడు సెవంత్‌డే ఎడ్వంటిష్టు సంఘమని పిలువబడేవారుగా రూపొందారు. యెహోవా సాక్షులు అని పిలువబడేవారి ఉద్యమానికి తొలి అధ్యక్షుడు రస్సల్. రుథర్‌పోర్డ్ యెహోవా సాక్షుల ఆర్గనైజేషన్‌కు రెండవ అధ్యక్షుడు. ఆమ్‌స్ట్రాంగ్ రేడియో చర్చ్ ఆఫ్ గాడ్ అని పిలువబడే గుంపుకు స్థాపకుడు, నాయకుడు. లిండ్‌సీ *The Late Great Planet Earth* అనే పుస్తకపు రచయిత. [3]ఆయన ఏ రీతిగా వెళ్లెనో ఆ రీతిగా వచ్చును (అపొ. 1:11).